

పిట్టలగూడెం ఎక్స్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన మాజీ జడ్పీ చైర్మన్ మల్లారెడ్డి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మల్లారెడ్డి సేవలు మరువలేనివి

- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

గుర్రంపోడ్, జనవరి 6: ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ చింతరెడ్డి మల్లారెడ్డి సేవలు మరువలేనివని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పిట్టలగూడెం ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన మాజీ జడ్పీ చైర్మన్ మల్లారెడ్డి,ప్రమీలాదేవిల విగ్రహాలను శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జడ్పీ చైర్మన్‌గా ఆయన జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, పీఏపల్లి ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీధనుంజయ్, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, ఎంపీటీసీ కుప్ప రాములు, పిట్టలగూడెం సర్పంచ్ పోలె రాములమ్మరామచంద్రం, దండెంపల్లి శంకర్ గౌడ్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

రాములమ్మకు మండలి చైర్మన్ గుత్తా నివాళి

హాలియా : జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి తల్లి చిట్టిపోలు రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శనివారం, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిసి యాదగిరి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం చిట్టిపోలు రాములమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట పెద్దవూర జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీ సలహాదారుడు చెన్ను సుందర్‌రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డిలింగయ్య, బీఆర్ఎస్ నాయకులు ఎడవల్లి మహేందర్‌రెడ్డి, అల్లి పెద్ది రాజు, వడ్డె సతీశ్‌రెడ్డి, జలీల్‌ఖాన్, అంజద్ ఖాన్, శ్రీను ఉన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

- ఆర్డీఓ చెన్నయ్య

మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ, జనవరి 6 : అర్హులైన పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆర్డీఓ చెన్నయ్య సూచించారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. 2020 అక్టోబర్ 30లోపు ఉత్తీర్ణులైన పట్టభద్రులు ఓటు హక్కును ఫామ్-18 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. అందుకోసం డిగ్రీ ప్రొవిజినల్ జిరాక్స్, ఓటరు ఐడీ, ఆధార్‌కార్డు జిరాక్స్‌ను దరఖాస్తుతో జత చేయాలని సూచించారు. డిగ్రీ జిరాక్స్‌పై గెజిటెడ్ ఆఫీసర్‌తో సర్టిఫైడ్ చేయించాలని సూచించారు. తాసీల్దార్ కార్యాలయాల్లో ఫామ్-18 అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్ చూపించి ఫామ్-18 ద్వారా కూడా ఓటు నమోదు చేసుకోవచ్చని వివరించారు. మార్చి 14 వరకు దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 4న ఫైనల్ ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగిన ప్రతిసారి కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు.

సీపీఐ నాయకుల వినతి

మిర్యాలగూడ : పట్టణంలోని యాద్గార్‌పల్లిలో గల పందిర్లపల్లి చెరువులో తగినంత నీరు నిల్వ ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు శనివారం ఆర్డీఓ చెన్నయ్యను కలిసి వినతిపత్రం అందించారు.వినతిపత్రం అందించిన వారిలో ఎండీ.సయీద్, ధీరావత్ లింగానాయక్, కాటం కరుణాకర్, వల్లపట్ల వెంకన్న ఉన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించండి : ఎంపీపీ శ్రీదేవి

మురుగు కాల్వను పరిశీలిస్తున్న ఎంపీపీ

నకిరేకల్, జనవరి 6 : మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీగంగాధర్ ఆదేశించారు. నకిరేకల్ మండలంలోని కందిమల్ల వారిగూడెం గ్రామంలో శనివారం ఆమె పర్యటించారు. మురుగు కాల్వలను పరిశీలించి వెంటనే శుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి : ఎంఈఓ

చందంపేట, జనవరి 6 : విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధించాలని ఎంఈఓ సామ్యానాయక్ సూచించారు. శనివారం మండలంలోని కాట్రావత్‌తండా, గాగిళ్లాపురం, పోలేపల్లి, గుంటిపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులతో సమావేశం పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు సమాజంపై అవగాహన కల్పించాలని, క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. హెచ్ఎంలు ధర్మానాయక్, చౌదరి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

వధువు కావలెను
అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35Y. M.Sc., M.Ed. జూ॥, డిగ్రి కాలేజీ ప్రైవేట్ లెక్చరర్, 20 వేలు, ఆస్తి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.
NLG-

OWN BUSINESS OFFER
★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

WANTED
★ప్రముఖ సంస్థ హాలియా నందు పని చేయుటకు పారిశుద్ధ్య కార్మికులు మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. హాలియా ప్రాంతం వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. Ph: 7675910480.
NT-319652

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యాడ్స్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మాడుగులపల్లి : 9182777030 | చండూరు : 9182777030
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | హుజూర్‌నగర్ : 9182777030

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నార్కట్‌పల్లి : ప్రజాపాలన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

శాలిగౌరారం : ఇటుకులపహాడ్ గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

- సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

హాలియా/గుర్రంపోడు, జనవరి 6 : పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. అనుముల మండలం తిమ్మాపురం, గుర్రంపోడ్ మండలంలోని తెరాటిగూడెం, చేపూర్, పాల్వాయి, తానేదార్‌పల్లి గ్రామాల్లో శనివారం జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ ఆరుగ్యారెంటీలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన చేపట్టిందన్నారు. దరఖాస్తులను అధికారులు ఈ నెల 17 వరకు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ జయశ్రీ, ఆర్ఐ శంకర్, సర్పంచ్ గానూతల వెంకటమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లిరెడ్డి లింగారెడ్డి, గౌని రాజారమేశ్‌యాదవ్, కుందూరు రాజేందర్‌రెడ్డి, గుర్రం అమరేందర్‌రెడ్డి, లింగారెడ్డి, కట్టెబోయిన అనిల్, గుర్రంపోడులో తాసీల్దార్ మహ్మద్ తౌఫిక్‌అహ్మద్, ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

హాలియా : తిమ్మాపురంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

గ్రామాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మండలంలోని మాండ్ర గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్లు, రూ.5లక్షలతో కల్వర్టు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. మాండ్ర గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని, నార్కట్‌పల్లి నుంచి మాండ్ర వరకు డబుల్ రోడ్డు పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ దొండ సౌమ్యారమేశ్, మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, నాయకులు ఊషయ్య, సట్టు సత్తయ్య పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : మండలంలోని నర్సింహాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవీగంగాధర్ దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ రమేశ్, తాసీల్దార్ ప్రసాద్, సర్పంచులు మాలె పవన్‌రెడ్డి, గుడుగుంట్ల లక్ష్మమ్మాశంభయ్య, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీవెంకన్న పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం, జనవరి 6 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని ఊట్కూర్, ఇటుకులపహాడ్ గ్రామాల్లో శనివారం చివరి రోజు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. పేదల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకందేలా చూడాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ ఎర్ర రణధీరాయా దగిరి, సర్పంచులు వేముల లింగయ్య, అల్లి సైదులు, మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, ఎంపీటీసీ నోముల జనార్దన్, అన్నెబోయిన సుధాకర్, కుర్ర లింగయ్య, కప్పల శ్రీధర్, మాచర్ల శ్రీను, పుల్లూరి దేవేందర్, వేముల గోపీనాథ్, శేషరాజుల పెల్లి రామచంద్రు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ

ప్రజాపాలన దరఖాస్తుల అన్‌లైన్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

నీలగిరి, డిసెంబర్ 6 : రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం పథకం కింద చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ శనివారంతో ముగిసింది. నల్లగొండ పట్టణంలోని 48 వార్డుల్లో సుమారు 43వేల దరఖాస్తులు వచ్చాయి. ఆయా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. అందుకోసం నల్లగొండ మహిళా డిగ్రీ కళాశాలలో 48 కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు పరిశీలించారు. అనివార్య కారణాల వల్ల దరఖాస్తులు ఇవ్వని వారి కోసం మున్సిపాలిటీలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, అందులో అందించవచ్చని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, అదనపు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ ఈఈ రాములు, కౌన్సిలర్లు యామ కవితారాణీ దయాకర్ ఉన్నారు.

ముగిసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

దేవరకొండ, జనవరి 6 : అభయహస్తంలో భాగంగా ప్రభుత్వం చేపట్టే ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ శనివారంతో ముగిసింది. దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో 8,493 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు.

చందంపేట : చందంపేట మండల వ్యాప్తంగా సుమారు 12,333 వేలు, నేరేడుగొమ్ము మండలంలో 7,971 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

పెద్దఅడిశర్లపల్లి : ఉమ్మడి మండలంలో మొత్తం 31 గ్రామపంచాయతీలకు గానూ సుమారు 16వేల దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ దేవిక తెలిపారు. వీటిని ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నట్లు చెప్పారు.

పెద్దవూర : మండలంలో అభయహస్తం పథకాలకు 12,640 దరఖాస్తులతో పాటు, ఇతర దరఖాస్తులు 1822 వచ్చినట్లు ఎంపీడీఓ కె. విజయకురి ఒక ప్రకటనలో తెలిపారు.

కట్టంగూర్ : మండల వ్యాప్తంగా వారం రోజుల పాటు జరిగిన ప్రజాపాలనలో 20,164 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

నల్లగొండ సిటీ : కనగల్ మండలంలో నిర్వహించిన ప్రజాపాలనలో ప్రజల నుంచి 18,351 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి తెలిపారు. వీటిని ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : ప్రజాపాలనలో మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామ పంచాయతీల నుంచి 23,843 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. ఐదు గ్యారెంటీలకు 21,805 దరఖాస్తులతో పాటు మరిన్ని పథకాలకు 2,038 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు.

పెద్దవూర : అభయహస్తం పథకాల కోసం మండలంలో 12,640 దరఖాస్తులు, ఇతర పథకాలకు 1,822 దరఖాస్తులు ఎంపీడీఓ కె. విజయకురి ఒక ప్రకటనలో తెలిపారు.

డీవీఎంలో ముగ్గుల పోటీలు

డీవీఎం ఎంబీఏ కళాశాలలో సంక్రాంతి ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

రామగిరి, జనవరి 6 : నల్లగొండలోని చర్లపల్లి వద్దగల డీవీఎం కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జె. పుష్పాంజలి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల మన సంస్కృతి గురించి అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అజితారాణి, ప్రవళ్లిక, విజయ్, శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

వెల్మినేడు పాఠశాలలో విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చిట్యాల, జనవరి6 : మండలంలోని వెల్మినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతి విద్యార్థులకు శనివారం జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హీమోగ్లోబిన్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీను, టోల్ మేనేజర్ సంతోష్, సాంబశివ రావు, రామకృష్ణ, లాలయ్య, ఫౌండేషన్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ నరేశ్, నాగరాజు, రాజు, వెంకటేషం, ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు గడువు పెంపు

మిర్యాలగూడ రూరల్, జనవరి 6 : రాష్ట్రంలోని గురుకులాల్లో వచ్చే విద్యాసంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్లు అవంతీపురం గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ కేటగిరీలకు చెందిన, ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న బాల బాలికలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

8న చండూరు మండల సర్వసభ్య సమావేశం

చండూరు, జనవరి 6 : మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 8న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమ య్యే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు రావాలని కోరారు.

నేడు నల్లగొండలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 6 : పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున ఆదివారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏడీఈ శంకరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు పట్టణంలోని బస్టాండ్, అన్సారీకాలనీ, డాక్టర్స్‌కాలనీ, జిల్లా కోర్టు ఏరియా, రిజిస్ట్రేషన్ ఆఫీస్, గొల్లగూడ, రాంనగర్, పెద్దబండ, నటరాజ్‌టాకీస్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన

శాలిగౌరారం, జనవరి 6 : మండలంలోని వల్లాల గ్రామంలో పార్వతీ శుభలింగేశ్వర స్వామి ఆలయ రాజగోపురం నిర్మాణాని, నూతన ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఆలయ ధర్మకర్తలు వావిలాల రామలింగయ్యశర్మ పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ షేక్ ఇంతియాజ్, ఎంపీటీసీ మాదగోని కవితారామలింగయ్య, భూపతి అంజయ్యగౌడ్, భూపతి వెంకన్నగౌడ్, నరేశ్, గుండ్లపెల్లి శంకరయ్య, సైదులు పాల్గొన్నారు.

12నుంచి గ్రామీణ క్రీడోత్సవాలు

నకిరేకల్, జనవరి 6 : జిల్లా బాలకృష్ణారెడ్డి నేతృత్వంలోని జిల్లా రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో జాతీయ సమాఖ్య యువజన సంఘాల ఆధ్వర్యంలో భువనగిరిలో ఈ నెల 12,13,14తేదీల్లో ఉమ్మడి జిల్లా స్థాయి గ్రామీణ క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు యువజన సంఘాల జాతీయ నేత గుండ్లపల్లి బంగారయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడల్లో గ్రామీణ క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ట్రాక్టర్ ఢీకొని ఒకరి దుర్మరణం

- మరొకరికి గాయాలు

నార్కట్‌పల్లి, జనవరి 6 : ట్రాక్టర్ బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని అక్కెనపల్లి గ్రామ శివారులో శనివారం జరిగింది. ఎస్ఐ నర్సిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అక్కెనపల్లి గ్రామానికి చెందిన ముద్దం రామచంద్రు(63), అంజయ్యతో కలిసి బైక్‌పై తుమ్మలగూడెం నుంచి కక్కిరేణికి వెళ్తుండగా ట్రాక్టర్ అతివేగంగా వచ్చి ఢీకొంది. ప్రమాదంలో రామచంద్రు అక్కడికక్కడే మృతిచెందగా, అంజయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి కుమారుడు స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లారీ బోల్తాపడి మరొకరు..

వేములపల్లి, జనవరి 6: అదుపుతప్పి లారీ బోల్తా పడడంతో ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శనివారం ఉదయం మండలంలోని బుగ్గబావిగూడెం సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేకరీ ఫుడ్ తయారు చేసే పదార్థాలను నెల్లూరు నుంచి ముంబైకు తరలిస్తున్న లారీ బుగ్గబావిగూడెం సమీపంలో గంగదేవమ్మ గుడి వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన పొలాల్లో బోల్తా పడింది. దాంతో లారీ క్లీనర్ వాన్వె ఆశీశ్ బాలు(18) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. లారీ డ్రైవర్‌తో పాటు మరో క్లీనర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ప్రమాదం జరిగినట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బైక్‌లు దొంగిలించిన ముగ్గురికి రిమాండ్

కొండమల్లేపల్లి, జనవరి 6 : రెండు బైక్‌లు, రూ.90వేల నగదు దొంగిలించిన ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐ వీరబాబు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. కొండమల్లేపల్లి పట్టణ పరిధిలోని పాత గ్రామానికి చెందిన బోడ యాదయ్యకు చెందిన బుల్లెట్ బైక్ అక్టోబర్ 27న చోరీకి గురికాగా ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టగా అనుమానాస్పదంగా కనిపించిన తిప్పర్తి మండలంలోని ఖాజీరామారం గ్రామానికి చెందిన గంటె కంపు మధుకుమార్‌ను అదుపులోకి తీసుకొని అతడి వద్ద నుంచి బుల్లెట్ బైక్, నకిరేకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పల్సర్ బైక్ దొంగిలించిన కోదాడలోని బంజారా కాలనీకి చెందిన కారం శ్రీకాంత్‌ను పట్టుకొని అతడి వద్ద నుంచి బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాంతో పాటు జేబీ కాలనీకి చెందిన రమావత్ పుల్‌సింగ్ ఇంట్లోంచి రూ. 90 వేల నగదు దొంగిలించిన కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన దేవరాయ సత్యనారాయణను కూడా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

జాతీయ సమైక్యతా శిబిరానికి కేఎన్ఎం విద్యార్థి

విద్యార్థి మహేశ్‌ను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య, అధ్యాపకులు

మిర్యాలగూడ, జనవరి 6 : ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేడ్చల్, మల్కాజ్‌గిరిలో జరిగే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపునకు స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్ బి.మహేశ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షమయ్య తెలిపారు. శనివారం కళాశాలలో మహేశ్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ టి.వెంకటరమణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాంరెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.కోటయ్య, జె.నరేందర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నెల్లికల్ లిఫ్టుపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

నందికొండ, జనవరి 6 : నెల్లికల్ లిఫ్టు నిర్మాణంపై ఇంజినీర్లు, ఎన్నెస్పీ అధికారులతో శనివారం ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, సీఎల్పీ మాజీ నేత కుందూరి జానారెడ్డి సమీక్